ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.06.2024 సమయం: 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యా, వ్యవసాయ రంగాలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే ప్రత్యేక కమీషన్ లు ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.
2. నరేంద్రమోదీ వరుసగా మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత నిధుల విడుదల దస్త్రంపై ప్రధానమంత్రి తొలి సంతకం చేశారు.
3. దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగం, మానవ సమాజం మనుగడకి ప్రధాన ఆధారం అని తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు.
4. ఆంధ్రప్రదేశ్ లో రేపు జరిగే తెలుగుదేశం పార్టీ శాసనసభ పక్ష సమావేశం చంద్రబాబునాయుడిని తమ నేతగా ఎన్నుకుంటుంది. ఎల్లుండి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

**CM:**

విద్యా, వ్యవసాయ రంగాలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు త్వరలోనే కమీషన్ లు ఏర్పాటు చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, పెట్టుబడి అని విద్యారంగంలో పెట్టే పెట్టుబడి వల్ల సమాజం లాభం పొందుతుందని ఆయన అన్నారు. హైదరాబాద్ లో ఈరోజు రవీంద్ర భారతిలో జరిగిన ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతి గ్రామం, తండాలో విద్యా సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం కట్టుబడి వుందని, రాష్ట్రంలో ఏక ఉపాధ్యాయ బడులను మూసివేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. శిథిలావస్థకు చేరుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాలకు ప్రభుత్వం 2 వేల కోట్ల రూపాయలతో మరమ్మత్తు పనులు

చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచేందుకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగించామని, గ్రీన్ ఛానెల్ ద్వారా వారికి నిధులు విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్లు కూడా చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో సెమీ రెసిడెన్సియల్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రభుత్వ పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను ప్రదానం చేశారు.

**PN**

**MODI-PM KISAN:**

ప్రధానమంత్రిగా నరేంద్ర మోది ఈరోజు మూడవసారి పదవీ బాధ్యతలు చేపట్టారు. పీఎం-కిసాన్ సమ్మాన్ నిధి 17వ విడత నిధుల విడుదలపై తొలి సంతకం చేశారు. ఇందువల్ల 9 కోట్ల 30 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుంది. 20 వేల కోట్ల రూపాయలను రైతులకు పంపిణీ చేస్తారు. రైతుల సంక్షేమం పట్ల కొత్త ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ఈ తొలి నిర్ణయం తెలియజేస్తుందని నరేంద్రమోదీ ఈ సందర్భంగా చెప్పారు.

**NSD**

**CABINET:**

కేంద్ర మంత్రి వర్గం మొదటి సమావేశం ఈ సాయంత్రం కొత్త ఢిల్లీలో జరుగుతుంది. నిన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, నూతన మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్రపతి భవన్ లో వారి చేత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు.

**NSD**

**PJTSAU**

దేశానికి వెన్నెముక లాంటి వ్యవసాయ రంగం, మానవ సమాజం మనుగడకి ప్రధాన ఆధారం అని ప్రొఫెసర్ జయంశంకర్, వ్యవసాయ విశ్వ విద్యాలయం కులపతి తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆరవ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ ఈరోజు మాట్లాడుతూ... అత్యధిక జనాభా కలిగిన భారతదేశం తన అవసరాల కోసం వ్యవసాయ దిగుమతులపై ఆధారపడే స్థితిలో లేదని వివరించారు. రైతులు పరిశోధన , ప్రయోగ ఫలితాలని ప్రత్యక్షంగా చూస్తేనే వాటిని స్వీకరిస్తారని.. శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించాలని గవర్నర్ సూచించారు. నీటి సమర్థ యాజమాన్యం ఉత్పత్తి , ఉత్పాదకతల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. వ్యవసాయానికి కీలకం విత్తనం అనీ.. ఈ వ్యవసాయ విశ్వ విద్యాలయం మెరుగైన వంగడాల్ని రైతాంగానికి అందిస్తుండడం హర్షదాయకమని రాధాకృష్ణన్ అభిప్రాయపడ్డారు.

PN

**CONGRATULATE:**

ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జి. కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర విభజన చట్టంలోని అంశాల అమలు, కేంద్ర ప్రభుత్వం నుంచి తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ కి రావాల్సిన నిధులు , పథకాలు, ప్రాజెక్టుల సాధనకు కృషి చేయాలని వారిని ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి కోరారు.

**PN**

**బడిబాట - మెదక్**

మెదక్ జిల్లా బడిబాట కార్యక్రమం విజయవంతం అవడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా అధికార యంత్రాంగం వినూత్న కార్యక్రమం చేపట్టారు . జిల్లాలో ఉన్న ప్రత్యేక అధికారులకు , మహిళా ఉద్యోగులకు వెసులుబాటు కల్పించారు. బడిబాట కార్యక్రమం లో భాగంగా ఈ రాత్రి నర్సాపూర్ నియోజకవర్గంలోని నర్సాపూర్ మండలంలో ఉన్న జక్కపల్లి గ్రామంలో పల్లెనిద్ర

చేయనున్నారు. జిల్లాలో ఆయా గ్రామ, మండలాల జిల్లా స్థాయిల్లో పల్లెనిద్ర చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

**పి టి సి, మెదక్ జిల్లా**

**వరంగల్ బడిబాట**

బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలనే సంకల్పంతో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ఈనెల 6న ప్రారంభించి 19 వరకు నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. నేడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బడిబాట కార్యక్రమ గోడప్రతులను ఈరోజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా బాల కార్మికులు , బడీఈడు పిల్లలు పాఠశాలల్లో ఉండే విధంగా కార్యాచరణ రూపొందించాలని తెలిపారు.

పిటిసి, వరంగల్

**జిహెచ్ఎంసి - ప్రజావాణి**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున మూడు నెలల తర్వాత జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో ఈరోజు ప్రజావాణి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి , కమిషనర్ ఆమ్రపాలి కాటా ప్రజల నుండి విన్నపాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసినందున ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. ఈరోజు నిర్వహించిన ప్రజావాణి లో మొత్తం 27 విన్నపాలు వచ్చాయని దాంతో పాటు ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 8 విన్నపాలు వచ్చాయని, వీటన్నింటినీ వారం రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు.

పిటిసి, హైదరాబాద్

**TDP:**

ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ శాసనసభ పక్ష సమావేశం రేపు జరుగుతుంది. రేపు ఉదయం జరిగే సమావేశంలో నారా చంద్రబాబు నాయుడిని తమ నాయకుడిగా ఎన్నుకుంటారు. ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలైన టిడిపి, జనసేన, బిజెపి రేపు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ను కలుసుకుని ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నామని కోరనున్నట్లు పార్టీ ప్రతినిధి జోత్స్న తిరునగరి తెలిపారు. విజయవాడ గన్నవరం ఎయిర్ పోర్ట్ సమీపంలోని కేశరపల్లిలో ఉన్న ఐటి పార్కు వద్ద ఎల్లుండి ఉదయం ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవం జరుగుతుంది.

**DESK**

**WEATHER:**

తెలంగాణలో అక్కడక్కడ రానున్న మూడు రోజుల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉంది. వాతావరణ కేంద్రం ఈరోజు అందించిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో పలు చోట్ల రానున్న 7 రోజుల్లో ఓ మోస్తారు వర్షం కురిసే అవకాశం ఉంది. గత 24 గంటల్లో ఒకటి, రెండు ప్రాంతాల్లో వర్షం కురిసింది. ఆదిలాబాద్ లో నిన్న అత్యధిక ఉష్ణోగ్రత 39.8 డిగ్రీలుగా నమోదైంది.

**PN**

**PROJECTS:**

తెలంగాణ లోని కృష్ణా నది పరివాహక ప్రాంతంలోని జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వచ్చే ఇన్ ఫ్లో ప్రారంభమైంది. గత 24 గంటల్లో జూరాల ప్రాజెక్ట్ కు సగటున 4 వేల క్యూసెక్కుల నీరు రాగా శ్రీశైలం ప్రాజెక్టుకు సగటున 3 వేల క్యూసెక్కుల నీరు చేరింది. శనివారం నాటికి తుంగభద్ర ప్రాజెక్టుకు సగటున 2 వేల 6 వందల క్యూసెక్కుల నీరు చేరింది. గత నాలుగు రోజులుగా కర్ణాటకలోని నారాయణ పూర్ డ్యామ్ 4.5 టిఎంసి ల నీటితో సగటున 11 వేల 713 క్యూసెక్కులకు చేరింది.

**DESK**

**CGP:**

హైదరాబాద్ దుండిగల్ లో ఈనెల 15వ తేది నుంచి జరిగే 2013వ బ్యాచ్ ఆఫీసర్స్ కోర్స్ - కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ కు వైమానిక సిబ్బంది ప్రధానాధికారి ఎయిర్ ఛీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి రివ్యూ ఆఫీసర్ గా వ్యవహరిస్తారు. ఫ్లైట్ క్యాడెట్ల శిక్షణ విజయవంతంగా పూర్తి అయినందుకు సంప్రదాయబద్ధ కవాతు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎయిర్ ఛీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి రాష్ట్రపతి తరుపున అధికారిక చిహ్నాలు, ఫ్లైట్ క్యాడెట్లకు వైమానిక దళ ర్యాంకు చిహ్నాలు అయిన వింగ్స్ ను కూడా ఆయన ప్రదానం చేస్తారు. నౌకాదళం, తీర రక్షణ దళం అధికారులతో పాటు మిత్ర దేశాలకు చెందిన అధికారులు కూడా విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్నారు.

**PN**

**సంగారెడ్డి లో 13 న జాబ్ మేళా**

సంగారెడ్డి జిల్లా ఉపాధి కార్యలయం ఆధ్వర్యంలో 13న జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఏ వందన తెలిపారు. సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని పాత వెలుగు కార్యాలయంలోని ఉపాధి కార్యాలయ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. MSPS సంస్థలో 72 ఖాళీలకు బీ టెక్ / ఐటీఐ డిప్లొమా ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ఉపాధి కల్పానాధికారి తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబరు 08455-271010 సంప్రదించవచ్చని అన్నారు.

**PTC, SANGAREDDY**

**జంతువుల రక్షణ కేంద్రం**

కామారెడ్డి మండలం రామేశ్వర్ పల్లిలో ఈరోజు జంతువుల రక్షణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. కామారెడ్డి మున్సిపల్ ఆధ్వర్యంలో జంతువులకు రక్షణ కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కుక్కలకు ఇక్కడ శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. కుక్కల బారీ నుంచి ప్రజలను రక్షించడానికి జంతువుల రక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా

**ROADS:**

రాష్ట్రంలో 436 కిలో మీటర్ల మేర రోడ్ల మరమ్మత్తులను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ పనులను చేపట్టేందుకు రోడ్లు, భవనాల శాఖ అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తి చేయడానికి విధి విధానాలపై పని చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందు చేపట్టవలసిన ఈ మరమ్మత్తు పనులను ఎన్నికల ప్రవర్తనా నియమావళి కారణంగా చేపట్టలేక పోయారు. కేంద్ర రోడ్డు మౌలిక సదుపాయాల నిధి కింద కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి గత ఆర్థిక సంవత్సరంలో 850 కోట్ల రూపాయలు కేటాయించింది. గత సంవత్సరం  శాసనసభ ఎన్నికల కారణంగా రోడ్డు మరమ్మత్తు టెండర్ ప్రక్రియను పూర్తి చేయలేక పోయారు.

**DESK**

**నకిలీ పత్తి విత్తనాలు**

మంచిర్యాల జిల్లా లోని బీమారం పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఆవడం వద్ద  ఆటోలో నకిలీ పత్తి విత్తనాలను తరలిస్తున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుండి 107 కిలోల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.   గుంటూరు జిల్లాకు చెందిన నాగేశ్వరరావు కర్నూలు నుంచి తక్కువ ధరకు నకిలీ పత్తి విత్తనాలు కొనుగోలు చేసి మంచిర్యాల జిల్లాలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు.

పిటిసి, మంచిర్యాల జిల్లా

**CONDOENCE:**

మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తమ్ముడు, మోండా మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ మృతి పట్ల బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు విచారం వ్యక్తం చేశారు. శంకర్ మోండా మార్కెట్ తో పాటు బోయిన్ పల్లి మార్కెట్ వర్తకుల సంఘం అధ్యక్షుడిగా వ్యాపారుల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని తారక

రామారావు అన్నారు. గత కొద్ది రోజుల నుంచి శంకర్ యాదవ్ అనారోగ్యంతో ఉన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి ప్రగాఢ సంతాపం తెలిపారు.

**PN**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 10th JUNE, 2024**

**SDP : HR**

**PAGE NO: 01**

**WEATHER:** Thunderstorms with rain accompanied by lightning and gusty winds are likely to occur at isolated places in Telangana during the next three days. Meteorological Centre said in its daily weather report today that light to moderate rain or thundershowers is likely to occur at a few places over the State during the next seven days. Rain occurred at one or two places over Telangana during the last 24 hours. The highest maximum temperature of 39.8 degrees Celsius was recorded at Adilabad yesterday, the report added. PN 7

**CGP:** Chief of Air Staff (CAS) Air Chief Marshal VR Chaudhari will be the Reviewing Officer (RO) for the Combined Graduation Parade (CGP) of the 213rd Officers' Course at the Air Force Academy (AFA) at Dundigal in Hyderabad 15th of this month. The event will be held with traditional military splendour to mark the successful completion of pre-commissioning training for flight cadets of the Flying and Ground Duty branches of the Indian Air Force (IAF). During the ceremony, the RO will confer President's Commission on the graduating trainees. The event will also include presentation of 'Wings' to the Flight Cadets, officers of the Indian Navy, Indian Coast Guard, and officers from friendly foreign countries who have successfully completed their flying training. PN 10

**MODI - PM KISAN:** Narendra Modi today took charge as Prime Minister for the third time. After assuming the charge, Modi signed the first file authorising release of 17th instalment of PM-Kisan Samman Nidhi. This will benefits nine crore 30 lakh farmers by distributing around twenty thousand crore rupees. Modi said his first decision of the new government shows commitment of government to farmer welfare. He said, his government will keep working even more for farmers and agriculture sector in times to come. The PM-KISAN Scheme was launched in 2019 with an aim to provide income support to all landholder farmer families. NSD 8

**CONGRATULATE:** Chief Minister A Revanth Reddy today congratulated G Kishan Reddy, Ram Mohan Naidu and other newly-sworn in Union Ministers from Telangana and Andhra Pradesh.He urged them to work for implementation of the provisions of the Andhra Pradesh Reorganisation Act, 2014 and to get funds and projects from the Centre to both the States, according to a post on X by Revanth Reddy. While Kishan Reddy and Ram Mohan Naidu were sworn in as